నేటి ప్రభాత
సూర్య
తెలుగు దిన పత్రిక
బుధవారం
27-8-2025
తెలంగాణ ఉమ్మడి జిల్లాలు




# సాహిత్య సామ్రాట్ డాక్టర్ అన్నాభావు సాఠె విగ్రహ విష్కరణ మహోత్సవం





### ముధోల్ శాసన సభ్యులు పవార్ రామారావు పటేల్

**నిర్మల్ నేటి ప్రభాత సూర్య / ముధోల్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆగస్టు 26**

ఈరోజు కుంటాల మండలంలోని అంబకంటి గ్రామంలో దివంగత పిప్పెర బాపూరావు జ్ఞాపకార్థం విగ్రహ దాత పిప్పర వెంగళ్ రావు సాహిత్య సామ్రాట్ డాక్టర్ అన్నాభావు సాఠె విగ్రహా ఆవిష్కరణ మహోత్సవంలో పాల్గొన్న ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ . మహిళలు మంగళ హారతులతో, డప్పుమేళాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సాహిత్య సామ్రాట్ అన్న బహు సాఠే జీవితం నేటి తరానికి ఆదర్శమని,దళితులు చదువుకు ప్రాధాన్యత ఇవ్వాలని, అన్నీ రంగాల్లో రాణించాలని అన్నారు.తన రచనలు ఉపన్యాసాల ద్వారా పీడిత ప్రజలను జాగృతం చేసిన మహనీయుడని తెలిపారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణం తో పాటు, అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో ప్రాధాన్యత ఇస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర జిల్లా నాయకులు గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

జు కుంటాల మండలంలోని అంబకంటి గ్రామంలో దివంగత పిప్పెర బాపూరావు జ్ఞాపకార్థం విగ్రహ దాత పిప్పర వెంగళ్ రావు సాహిత్య సామ్రాట్ డాక్టర్ అన్నాభావు సాఠె విగ్రహ ఆవిష్కరణ మహోత్సవంలో పాల్గొన్న ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ మహిళలు మంగళ హారతులతో, డప్పుమేళాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సాహిత్య సామ్రాట్ అన్న బహు సాఠే జీవితం నేటి తరానికి ఆదర్శమని,దళితులు చదువుకు ప్రాధాన్యత ఇవ్వాలని, అన్నీ రంగాల్లో రాణించాలని అన్నారు.తన రచనలు ఉపన్యాసాల ద్వారా పీడిత ప్రజలను జాగృతం చేసిన మహనీయుడని తెలిపారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణం తో పాటు, అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో ప్రాధాన్యత ఇస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర జిల్లా నాయకులు గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## సబ్ రిజిస్టర్ కార్యాలయం తరలింపును వ్యతిరేకిస్తూ మంచిరెడ్డి వినతి



**ఇబ్రహీంపట్నం- నేటి ప్రభాత సూర్య, జోన్ ఇంచార్జ్ (ఆగస్టు 26)**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో నియోజకవర్గ ప్రజలకు 01-06-1969 నుండి అందుబాటులో ఉన్న "సబ్ రిజిస్టర్ ఆఫీస్"ను మహేశ్వరం నియోజకవర్గంలోని మంఖాల్ కు తరలించే కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయం ప్రజలకు అసౌకర్యం కలిగిస్తుందని, ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డికి వి మంగళవారం వినతి పత్రం సమర్పించారు.ప్రజల వద్దకే పాలన తీసుకొస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం హయంలో నిర్మాణం మొదలుపెట్టిన భవనాన్ని పూర్తి చేయకుండా ఉన్న కార్యాలయాలను నియోజకవర్గం నుండి తరలిస్తే నియోజకవర్గ అభివృద్ధి ఆగిపోవడమే కాకుండా ఉపాధి అవకాశాలు కోల్పోతామని కలెక్టర్ గారికి సవివరంగా తెలిపి ఈ నిర్ణయాన్ని తక్షణమే ఆపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బీఆర్ఎస్నాయకులు, పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి



**రంగారెడ్డి జిల్లా కలెక్టర్- సూర్య (ఆగస్టు 26)**

గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ అన్ని శాఖల సమన్వయంతో ఘనంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనము సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ గణేష్ చతుర్థి ఉత్సవాల ఏర్పాట్ల పై, ఇందిరమ్మ ఇండ్ల పై, వనమహోత్సవం పై మున్సిపల్ కమిషనర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 27న వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభమై సెప్టెంబర్ 6న నిమజ్జనం చేయన్నునందున, వినాయక మండపాలు ఏర్పాటు చేసే భక్తులు, నిర్వాహకులు భక్తి శ్రద్దలతో సురక్షిత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి మండపాల నిర్వాహకులు తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. జిల్లాలో మున్సిపాలిటీల పరిధిలో గణేష్ నిమజ్జనం నిర్వహించేందుకు గుర్తించిన చెరువుల వద్ద సానిటేషన్, భారీ కేడింగ్, లైటింగ్, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గణేష్ నిమజ్జనం నిర్వహించే ప్రదేశాల వద్ద క్రెన్లు, బారికేడింగ్, వేదిక ఏర్పాట్లు మున్సిపల్ కమిషనర్లు, ఆర్ అండ్ బి శాఖ అధికారులు కలసి చేపట్టాలని, అధికారులు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా ప్రణాళిక రూపొందించుకొని సమన్వయముతో పని చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల పై సమీక్షిస్తూ జిల్లాలో మున్సిపల్ కార్పొరేషన్ల, మున్సిపాలిటీల పరిధిలో గ్రౌండింగ్ పూర్తి అయి బేస్మెంట్ స్థాయి వరకు వచ్చిన ఇండ్ల లబ్దిదారులకు పేమెంట్ చేయాలని సూచించారు. వనమహోత్సవం పై సమీక్షిస్తూ మున్సిపల్ కార్పొరేషన్ల, మున్సిపాలిటీల పరిధిలో నిర్దేశించిన లక్ష్యాలను వంద శాతం పూర్తి చేయాలని, అవెన్యూ ప్లాంటేషన్ను అధిక సంఖ్యలో చేపట్టాలని కమిషనర్లకు సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనరులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి విజయ్ గణేష్ మండలి ఆధ్వర్యంలో వైభవంగా వినాయక ఆగమన్

- 100 బైకులతో వినాయకుడి ఆగమన్ శోభాయాత్ర ఆకర్షణ
- భక్తుల సందడితో అంగరంగ వైభవంగా సాగిన సందడి
- చవితి రోజే విగ్రహ ప్రతిష్టాపన
- తొమ్మిది రోజుల నవరాత్రి ఉత్సవాలకు మండలి సన్నాహాలు





**మంచిర్యాల జిల్లా. నేటి ప్రభాతసూర్య. మందమర్రి,ఆగస్టు 26:**

శ్రీ లక్ష్మి విజయ్ గణేష్ మండలి ఆధ్వర్యంలో వినాయక ఆగమన్ శోభాయాత్ర అంగరంగ వైభవంగా జరిగింది. మండలి సభ్యులు ప్రత్యేకంగా నిర్వహించిన ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా నల్లాల ఓదెలు, ఆయన సతీ మణి భాగ్యలక్ష్మి, రత్నం ప్రదీప్, గదాం జనార్ధన్ హాజరై వినాయకుడిని ఆవిష్కరించారు.కమిటీ సభ్యులు రామేశ్వర్, రవికిరణ్, సాయి వర్మ, రాకేష్, అశ్వత్, వినయ్, వివేక్, సాయి ప్రణయ్, శివకుమార్, సురేందర్, మహేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. శోభాయాత్రలో ప్రత్యేక ఆకర్షణగా 100 బైకులతో భారీ ర్యాలీ నిర్వహించారు.బస్టాండ్, రైల్వే గేట్, మార్కెట్ వీధుల గుండా సాగిన ఈ శోభాయాత్రలో స్థానిక నాయకులు, ఆహ్వానితులు, భక్తులు భారీగా పాల్గొని గణేశుడికి ఘన స్వాగతం పలికారు. చివరగా దీపక్‌నగర్ శ్రీకృష్ణ గార్డెన్స్ సమీపంలోని మండపానికి విగ్రహాన్ని తీసుకువచ్చి గణ స్వాగతంతో ఆగమన్‌ను పూర్తి చేశారు.

విగ్రహ ప్రతిష్టాపన ఈ నెల 27వ తేదీ వినాయక చవితి రోజున జరగనుందని కమిటీ సభ్యులు తెలిపారు. అదే రోజు నుంచి తొమ్మిది రోజులపాటు నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు మండలి సన్నాహాలు చేస్తోంది. వినాయక పండుగలో ప్రతిరోజూ ప్రత్యేక కార్యక్రమాలతో భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణం కల్పించనున్నట్లు కమిటీ స్కై టీమ్ సభ్యులు వెల్లడించారు.

## వినాయక చవితి సందర్భంగా సేవా కార్యక్రమాలు

### కొండారెడ్డిపల్లి యువ నాయకులు ప్రేమ్ కుమార్ గౌడ్



**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (ఆగస్టు 26):**

కేశంపేట మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో వినాయక చవితి సందర్భంగా యువ నాయకులు ప్రేమ్‌కుమార్ గౌడ్ పలు సంఘాలకు సౌండ్ బాక్సులు, గణపతి విగ్రహాలను అందజేస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. నిన్న ఆరే కటిక సంఘం, బజరంగ్ దళ్ యూత్, వడ్డెర సంఘాలకు రూ.51,000 విలువ గల సౌండ్ బాక్సులు అందజేయగా, ఈరోజు వాల్య తండా నాయకులకు రూ.11,000 విలువైన బాక్సులు ఇచ్చారు. అదేవిధంగా మరికొన్ని ఆరు సంఘాలకు ఆరు గణపతి విగ్రహాలు అందజేసి, భక్తి శ్రద్ధలతో జరుపుకునేలా సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ రవీందర్ గౌడ్, నాయకులు జగన్మోహన్ రెడ్డి, గోపాల్ నాయక్, రవి నాయక్, లింగం నాయక్, సందీప్ నాయక్, శ్రీను నాయక్, సురేష్ కుమార్, సందీప్ గౌడ్, రాజు, మనీష్ గౌడ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో మిగిలి ఉన్న సీట్ల కోసం విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి

**చింతపల్లి -నేటి ప్రభాత సూర్య (ఆగస్టు 26)**

చింతపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాలలోని 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు, ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ, బైపిసి, సిఇసి గ్రూపులలో మిగిలి ఉన్న సీట్ల కొరకు, స్పాట్ అడ్మిషన్స్ తేది 28,29న, విద్యార్థినీ, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా, తెలంగాణ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ అమ్తుల్ జమాల్ అస్రా ప్రకటనలో తెలిపారు.






# అందంగా తయారు చేసిన మట్టి విగ్రహాలు

## ప్రతిభ కనబరిచిన జోవియల్ స్కూల్ విద్యార్థులు



**యాచారం నేటి ప్రభాత సూర్య ( ఆగస్టు 26):**
యాచారం మండల కేంద్రంలో జోవియల్ స్కూల్ విద్యార్థులు అందంగా మట్టి విగ్రహాలను తయారు చేశారు. మంగళవారం జోవియల్ విద్యార్థులు తయారు చేసిన మట్టి విగ్రహాలు ఎంతో ఆకర్షించాయి. మట్టి గణపతి నే పూజిద్దాం, రంగురంగుల విగ్రహాలని మానేద్దామని రుజువు చేస్తున్నారు. ప్రతి ఇంట్లో నవరాత్రులు మట్టి విగ్రహాలను పూజించాలని, ప్రకృతి కాపాడాలని విద్యార్థులు కోరారు. కరస్పాండెంట్ పల్లె శ్రీధర్ మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం జోవియల్ స్కూల్లో విద్యార్థుల చేత మట్టి గణపతులను చేయడమే గాక, ప్రకృతిని కాపాడాలని, విద్యార్థి తల్లిదండ్రులకు, మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పల్లెబాను తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకులతోనే పూజలు చేద్దాం- పర్యావరణాన్ని కాపాడుదాం..

## సింగరేణీయులకు పిలుపునిచ్చిన గౌతమ్ పొట్రు డైరెక్టర్




**మంచిర్యాల జిల్లా. నేటి ప్రభాత సూర్య. ఆగష్టు. 26:**
వినాయక చవితి సందర్భంగా సింగరేణి కార్మికులు, అధికారులు మట్టి వినాయక ప్రతిమలతో పూజా కార్యక్రమాలు నిర్వహించాలని, తద్వారా తమ వంతుగా పర్యావరణకు దోహదపడాలని సింగరేణి డైరెక్టర్ పర్సనల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ వెల్ఫేర్ గౌతమ్ పొట్రు పిలుపునిచ్చారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో సోమవారం ఆయన మట్టి వినాయక ప్రతిమలను ఉద్యోగులకు, అధికారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పర్యావరణహిత మైనింగ్ కు మారుపేరుగా నిలుస్తున్న సింగరేణి సంస్థ, పర్యావరణహితంగా వినాయక చవితి పండుగను తమ ఉద్యోగులు నిర్వహించుకోవాలన్న ఉద్దేశంతో గత కొన్ని సంవత్సరాలుగా మట్టి వినాయక ప్రతిమలను అందజేస్తుందని, కనుక ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు ఈ మట్టి ప్రతిమలతో వినాయక చవితిని ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారుచేసిన వినాయక ప్రతిమలు నిమజ్జనం అనంతరం చెరువుల్లో, జలాశయాలలో జల కాలుష్యానికి కారణం అవుతున్నాయని, దీనిని నివారించాలంటే మట్టి విగ్రహాలతో వినాయకుని పూజా కార్యక్రమాలు జరుపుకోవడం ఎంతో శ్రేయస్కరమని, తద్వారా మన పూర్వీకుల సాంప్రదాయాన్ని తిరిగి కొనసాగించిన వారమవుతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం మార్కెటింగ్ టి.శ్రీనివాస్, సింగరేణి భవన్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఆహార వృధా అరికట్టడంలో ముందంజలో 'అమ్మ ఆదర్శం యూత్'



**మంచిర్యాల జిల్లా:నేటి ప్రభాత సూర్య. ఆగష్టు. 26:**
"అమ్మ జన్మనిస్తుంది – అమ్మ ఆదర్శం యూత్ ఆకలి తీరుస్తుంది" అనే నినాదంతో మంచిర్యాల జిల్లాలోని గద్దెరాగిడి, రామకృష్ణపూర్ మరియు మందమర్రి పరిసర ప్రాంతాల్లో అమ్మ ఆదర్శం యూత్ సభ్యులు విశేష సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రాంతంలో జరిగిన వివిధ కార్యక్రమాలలో మిగిలిన ఆహార పదార్థాలను వృధా కాకుండా సేకరించి, పేద ప్రజలకు పంపిణీ చేస్తున్నారు. ఈ సేవా కార్యక్రమంలో సుదమల్ల రవి, తోటపెల్లి శ్రీనివాస్, దాసరి రాము సాయి మరియు బెజ్జంకి సాయి కీలక పాత్ర పోషించారు. ఆహార పదార్థాలు మిగిలినట్లు సమాచారం అందజేసిన భిక్షపతి, దినేష్, కుమార్లకు సంస్థ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. సమాజంలో ఆకలి సమస్యను నివారించేందుకు ప్రతి ఒక్కరూ ఈ యజ్ఞంలో భాగస్వాములు కావాలని అమ్మ ఆదర్శం యూత్ ఫౌండర్ %డ% ప్రెసిడెంట్ బండారి రవికుమార్ (9397666646) పిలుపునిచ్చారు.

# రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో ఉంచాలి

## సిపిఎం మండల కార్యదర్శి అల్లంపల్లి నరసింహ



**యాచారం నేటి ప్రభాత సూర్య (ఆగస్టు 26) :**
రైతులకు అవసరమైన యూరియా ను పంట పొలాలకు అందుబాటులో ఉంచాలని యాచారం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ అన్నారు. మంగళవారం మండల వ్యవసాయ అధికారి రవినాథ్ సిపిఎం నాయకులు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు కావలసినదంతా యూరియా సరఫరా చేయక వివక్షత చూపుతుందని అన్నారు. నెల రోజులుగా నాట్లు వేసిన రైతులు, పత్తి చేలకు యూరియా దొరకక, తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. యాచారం మండలం సొసైటీలో ప్రవేట్ షాపులకు 900 మీటర్ల యూరి అవసరం ఉందన్నారు. కానీ ఇప్పటికీ 26ల మాత్రమే వచ్చాయని, ఇంకా 25 లారీలు రావాల్సింది ఉండగా అధికారులతో తెలిపారు. మార్కెట్లో యూరియా బ్లాక్ మార్కెట్ ద్వారా అధిక ధరలకు విక్రయాలు జరుగుతున్నా యని ఆరోపించాడు. కేంద్ర బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపై వివక్షత చూపుతుందని, తెలంగాణ రైతులందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పెరమండ్ల అంజయ్య, పెండ్యాల బ్రహ్మయ్య, మెతుకుపల్లి రాములు, బోడ కృష్ణ, పోలే సత్యనారాయణ, పి వెంకటయ్య, ఎల్లయ్య ,జంగయ్య, నరసింహ, రాములు ,బోడ జంగయ్య, సత్తయ్య, రామచంద్రి ,రామ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతులు ఆందోళన చెందొద్దు

- మండల వ్యవసాయ అధికారి రవినాథ్
- మండలంలో కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నాయి.
- నానో యూరియాతో గుళికలు అన్ని పంటలకు వాడుకోవాలి
- యూరియా బస్తా రేటు 267రూ.



**యాచారం నేటి ప్రభాత సూర్య (ఆగస్టు 26):**
యాచారం మండల రైతులు యూరియా కోసం ఎలాంటి ఆందోళన చెందవద్దని మండల వ్యవసాయ అధికారి రవినాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సుమారు 2,3 రోజులలో యూరియా వస్తుందని అన్నారు. కాంప్లెక్స్ చెరువులో కూడా యూరియాలో నత్రజని ఉంటుందని, కాంప్లెక్స్ ఎరువులు కూడా అన్ని పంటలలో వాడుకోవాలని సూచించారు. అర లీటర్ నానో యూరియా, దస్త యూరియాతో సమానమని చెప్పారు. పంట దిగుబడిలో 8 శాతం అధికంగా, లిక్విడ్ రూపంలో ఉండే నానో యూరియాలోని సమానమైన నత్రజని ఉంటుందని తెలియజేశారు. రైతులకు ఆర్థిక భారాన్ని కూడా తగ్గిస్తుందని అవగాహన కల్పించారు. లీటర్ నీటిలో 4 ఎంఎల్ , నానో యూనియన్ కలిపి స్ప్రే చేయాలి. డ్రోన్ ద్వారా వినియోగిస్తే 10 లీటర్ల సామర్థ్యం ఉండి 250 ఎం.ఎల్, 20 లీటర్ల సామర్థ్యం ఉంటే 500 %ఎశ్రీ% సరిపోతుంది అని ని అన్నారు. దీని వాడడం వల్ల సాధారణ యూరియాతో పోలిస్తే 8% ఎక్కువ దిగుబడి వచ్చినట్లు తేలింది. తెలంగాణ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ, హాయ్ అక్క రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ స్టడీ లోను ఫలితాలు వచ్చాయని తెలియజేశారు. 45 కిలోల యూరియా బస్తకు, 500 ఎం ఎల్ నానో యూరియా సమానం, పంటల మీద యూరియా చల్లితే సగం నత్రజని మాత్రమే మొక్కలకు చేరుతుంది. మిగిలిన యూరియా నేల నీటిలో కలిసి కాలుష్యాన్ని పెంచు తుంది. నానో యూనియన్ స్ప్రే చేయడం ద్వారా నత్ర జని నేరుగా మొక్కలకు చేరుతుందని, ఈ కాలుష్యాన్ని తగ్గించడమే కాక పంటల దిగుబడి పెంచుతుందని అధ్యయనంలో వెల్లడైంది. ప్రతి రైతు లిక్విడ్ నానో యూరియా, డి ఏ పి వాడాలని మండల వ్యవసాయ అధికారి రవినాథ్ యాచారం ఫర్టిలైజర్ నాయిని రాజేందర్ రెడ్డి షాపులో అవగాహన కల్పించారు.

# వివిధ సమస్యలపై తహసిల్దార్‌కు వినతి పత్రం




**చింతపల్లి –నేటి ప్రభాత సూర్య (ఆగస్టు 26):**
మండలంలోని వివిధ గ్రామాలలో తిష్ట వేసిన సమస్యలపై భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం చింతపల్లి మండల తహసిల్దార్ రమాకాంత్ శర్మకు వినతిపత్రం అందిం చారు. చింతపల్లి మండలం లోని వివిధ గ్రామాలలో మంచి నీటి సమస్య,విద్యుత్ సమస్య, అదేవిధంగా గ్రామాలలో పారిశుద్ధ్య సమస్యలు, రోడ్ల సమస్యలు, గ్రామాలలో వానరాలు, శునకాలు, వరా హాల బెడద ఎక్కువై ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు స్థానికంగా ఉండి ప్రజలకు అందు బాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలని భారతీయ జనతా పార్టీ చింతపల్లి మండల శాఖ తరుపున వినతి పత్రం లో డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం చేయని యెడల చింతపల్లి మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు కూడా చేపడతామని మండల అధ్యక్షుడు సముద్రాల నగేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు,జిల్లా కార్యదర్శి ఎరిగి శెట్టి అనిత, సీనియర్ నాయకులు కుకుడపు రామకృష్ణ, ఎర్ర వెంకటయ్య, మండల ప్రధాన కార్యదర్శి వెన్నం శేఖర్, మోర వెంకట రమణ, నాళ్ల శివకుమార్, కుంభం శ్రీనివాస్ రెడ్డి, నల్ల సైదులు, బొడ్డు మహేష్,కొడిదాల శ్రీనివాస్, గజ్జ అభినవ్, పున్న భీమేష్, ఈశ్వర్ పాల్గొన్నారు.

# నవోదయ వినాయక మండలి ఆధ్వర్యంలో ఘనంగా నవరాత్రులు






**మంచిర్యాల జిల్లా. నేటి ప్రభాత సూర్య.ఆగష్టు. 26:**
మందమర్రి యాపల్ రెండో వార్డ్ శ్రీ నవోదయ లైన్‌లో శ్రీ నవోదయ వినాయక మండలి ఆధ్వర్యంలో నవరాత్రి వేడుకలు ఘనంగా ప్రారంభమవుతాయి.ప్రతి సంవత్సరం వినూత్న కాన్సెప్ట్‌తో వినాయకుని ప్రతిష్ఠిస్తూ ప్రత్యేకతను సాధిస్తున్న ఈ మండలి, ఈసారి "నవోదయ వినాయకుడు" అనే థీమ్‌తో భక్తులకు కొత్త అనుభూతిని అందిస్తోంది.
వేడుకల ప్రారంభ కార్యక్రమానికి స్థానిక ప్రజలు, వ్యాపార వర్గాలు, భక్తులు పెద్ద ఎత్తున హాజరై గణపతికి ఘన స్వాగతం పలుకుతారు. సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో నవరాత్రులు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి.మండలి ప్రతినిధులు మాట్లాడుతూ "ప్రతి సంవత్సరం కొత్త ఆలోచనలతో ప్రజలకు భక్తి పూర్వకమైన వినోదాన్ని అందించడం మా లక్ష్యం. సమాజంలో ఐక్యత, స్నేహభావం పెంపొందించడమే మా ఉద్దేశ్యం" అని తెలిపారు. ఈ సందర్భంగా నవోదయ విగ్రహదాతగా మల్యాల మంగ విజయ్ కుమార్ దంపతులు. మరియు వారి కుటుంబ సభ్యులు ముందుకు వచ్చి మండలి ప్రధాన దాతలుగా వ్యవహరించడం విశేషం. తొమ్మిది రోజుల పాటు భక్తి, ఆనంద వాతావరణంలో వేడుకలు సాగనున్నాయి. ఈ కార్యక్రమంలో నవోదయ మహిళా కమిటీ చిన్నపిల్లల వారు కమిటీ తో జరుగుతుంది. నవోదయ కమిటీ వారు మందమర్రి పట్టణ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసినారు.

# రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలి

## సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు సిలివేరు రాజు



**నేటి ప్రభాత సూర్య (ఆగస్టు 26):**
సిపిఎం కాగజ్ ఘాట్ శాఖ ఆధ్వర్యంలో ఆగపల్లి నుండి మంచాల వరకు రోడ్డు నిర్మాణం చేయాలని గ్రామంలో మంగళవారం నిరసన కార్యక్రమం చేశారు. గత బి ఆర్ ఎస్ కాలంలో సంక్షన్ అయిన రోడ్డు ఇప్పటి వరకు పూర్తి చేయక పోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ మధ్య కాలంలో వర్షాలు పడుతుండటంతో రోడ్డు మధ్యలో వర్షం నీరు నిలవడం వల్ల ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ఒక వైపు ప్రజా ప్రభుత్వం, ప్రజా పాలన అని చెప్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అవసరమైన పనులు చెయ్యడం లేదని, పేద ప్రజల భూములను ప్రయివేట్ వ్యక్తులకు అప్పచెప్పకుండ ప్రజలకే ఇవ్వాలని సోమవారం అనాజ్ పూర్ గ్రామం లో జరిగిన కార్యక్రమం లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వేస్లీని, జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య ను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు .ఆగపల్లి నుండి మంచాల వరకు రోడ్డు నిర్మాణ పనులు వెంటనే ప్రారంభం చేయకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి కందుకూరి యాదగిరి, నాయకులు కందుకూరి నగేష్, దూసరి యాదయ్య, బిక్షపతి, దానయ్య,భరత్, కృష్ణ, రాజు, రంజిత్, మణి పాల్గొన్నారు.

# వినాయక చవితి శుభాకాంక్షలు

## కాంగ్రెస్ యూత్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు గొరిగే హరికిషన్

**యాచారం నేటి ప్రభాత సూర్య ( ఆగస్టు 26):**



హిందువులలో గొప్ప పండుగ వినాయక చవితి, ఈ పం డుగను దేశవ్యాప్తంగా అంగరంగ వైభవంగా జరుపుకునే పండుగ అని కాంగ్రెస్ యూత్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు గొరిగే హరి కిషన్ అన్నారు. మంగళవారం సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే రంగారెడ్డి సహకారంతో ప్రజలందరూ వినాయక చవితిని జరుపుకోవాలని ఆయన కోరారు.

# మండల ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు

## బిఎన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ , బిల్లా కంటి శేఖర్ రెడ్డి

**యాచారం నేటి ప్రభాత సూర్య (ఆగస్టు 26):**



వినాయక చవితిని భక్తిశ్రద్ధలతో, పూజించాలని, ప్రతి ఏడాది గణేష్ నవరాత్రులు , తొమ్మిది రోజులు వినాయకుని పూజించి, పదవరోజు నిమజ్జనం , ప్రజలందరూ జరుపుకోవాలని బి. ఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిల్లా కంటి శేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం శ్రావణమాసం తర్వాత, భాద్రపదం మాసంలో వినాయక చవితి పండుగను కుల మతాల కతీతంగా జరుపుకుంటారని చెప్పారు. ఇలాంటి పండుగలు హిందువులలో ముఖ్యమైన పండుగని గుర్తిస్తారు. యాచారం మండల ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు మంచి ఈ పండుగను జరిగేలా చూడాలని ఆయన పిలుపునిచ్చారు.

# పాఠశాలలో వినాయక చవితి వేడుకలు



**నిర్మల్ నేటి ప్రభాత సూర్య /ముధోల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆగస్టు 26**
భైంసా మండలంలోని వాలేగాం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు వినాయక చవితి పురస్కరించుకొని మట్టితో వినాయకుడి ప్రతిమలను తయారు చేశారు. పీవోపీ(ప్లాస్టర్ ఆఫ్ పారిస్)తో తయారు చేసిన విగ్రహాలతో పర్యావరణానికి హాని జరుగుతుందనే సందేశాన్ని ప్రజలకు ఇవ్వడానికే విద్యార్థులతో మట్టి వినాయక విగ్రహాలను తయారు చేయించామని హెచ్ఎం రాధిక తెలిపారు. ఈ సందర్భంగా పర్యావరణాని కి హాని చేయని మట్టి విగ్రహాలను పూజించాలని హెచ్ఎం రాధిక, విద్యార్థులకు కోరారు.

# గత 12 ఏళ్లుగా మూతపడిన బాబుల్ గావ్ గ్రామ ప్రభుత్వ పాఠశాలను పున:ప్రారంభం

## కృషి ముధోల్ శాసన సభ్యులు పవార్ రామారావు పటేల్

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య : ఎమ్మెల్యే




**నిర్మల్ నేటి ప్రభాత సూర్య / ముధోల్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆగస్టు 26**
భైంసా మండలంలోని బాబుల్ గావ్ గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా మూత పడిన ప్రభుత్వ పాఠశాలను పునః ప్రారంభించిన ముధోల్ శాసన సభ్యులు పవార్ రామారావు పటేల్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన భోజనంతో పాటు ఉచిత పాఠ్య పుస్తకాలు, రెండు జతల యూనిఫామ్ అందించడంతో పాటు విశాలమైన తరగతి గదులు, ఆట స్థలం ఉంటాయన్నారు. తల్లిదండ్రులు ఆలోచించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలన్నారు.



